ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.07.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు కేంద్ర బడ్జెట్ 2024-25పై చర్చను పునఃప్రారంభించాయి.
2. సుప్రీంకోర్టు 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు నుంచి ప్రత్యేక లోక్ అదాలత్ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు.
3. ఈరోజు అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
4. ప్యారిస్ ఒలింపిక్స్‌లో మూడో రోజైన ఈరోజు మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్ రౌండ్‌లో రమితా జిందాల్ పోటీపడుతుండగా , పురుషుల విభాగం ఫైనల్‌లో అర్జున్ బాబుటా కూడా పోటీపడుతున్నారు.

## LS-EMPLOYMENT TODAY

పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు కేంద్ర బడ్జెట్ 2024-25పై చర్చను పునఃప్రారంభించాయి. ఈ సందర్భంగా కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ.... దేశంలో ఉద్యోగాల కొరత లేదని, ప్రస్తుత ప్రభుత్వ పు విధానపరమైన చర్యల వల్ల దేశంలో నిరుద్యోగం 3.2 శాతానికి తగ్గిందని అన్నారు. రాబోయే సంవత్సరాల్లో నిరుద్యో గం రేటు 3 శాతం కంటే తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసిస్తూ ఆయన... ప్రధానమంత్రి ప్యాకేజీ ఐదేళ్ల కాలంలో నాలుగు కోట్ల మందికి పైగా యువతకు ఉపాధి, నైపుణ్య అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం 2 లక్షల కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. గత రెండేళ్లలో కార్మికుల భాగస్వామ్య రేటు , కార్మికుల జనాభా నిష్పత్తి

పెరిగినట్లు మంత్రి తెలిపారు.  కార్మిక శక్తి భాగస్వామ్య  రేటు 44 శాతానికి, కార్మికుల జనాభా నిష్పత్తి 40 శాతానికి చేరుకుందని డాక్టర్ మాండవీయ చెప్పారు.

NSD

## LOK ADALAT

సుప్రీంకోర్టు 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని   ఈరోజు నుంచి ప్రత్యేక లోక్ అదాలత్ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆకాశవాణి న్యూస్‌తో జస్టిస్ కె.వి. విశ్వనాథన్ ప్రత్యేకంగా మాట్లాడుతూ... సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా ఉందని చెప్పారు. లోక్ అదాలత్ లేదా పీపుల్స్ కోర్టును సద్వినియోగం చేసుకోవాలని ఆయన న్యాయవాదులను కోరారు. వివాదాలను స్వచ్ఛందంగా , సామరస్యంగా పరిష్కరించుకునేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా  ఉపయోగపడుతుందని తెలిపారు. లోక్ అదాలత్‌లు న్యాయాన్ని పొందేందుకు సమర్థవంతమైన , తక్కువ ఖర్చుతో కూడుకున్న సాధనమని జస్టిస్ విశ్వనాథన్ అన్నారు.

NSD

## QUAD MEETING

టోక్యోలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం జరుగుతోంది. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్‌తో పాటు జపాన్ , అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన విదేశాంగ మంత్రు లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.  ప్రస్తుతం క్లిష్టమైన పరిస్థితులు నడుస్తున్నాయని,  ప్రపంచ ఆర్థిక వృద్ధిని నిర్ధారించడం ఒక ప్రధాన సవాలు గా ఉందని  తన  ప్రసంగంలో  డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు.  విశ్వసనీయమైన, పారదర్శకమైన డిజిటల్ భాగస్వామ్యాల కోసం మేము ముందుకు వచ్చినట్లే, సరఫరా గొలుసులు  సుస్థిరతపై ప్రత్యేక దృష్టి సారించాయని ఆయన అన్నారు. మానవ నిర్మిత లేదా సహజమైన అంతరాయాలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ వ్యవస్థను రుజువు చేయగలిగేది సమిష్టి కృషి మాత్రమే అని  డాక్టర్ జై శంకర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

NSD

## TIGER DAY

ఈరోజు అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. పులుల సహజ ఆవాసాలను రక్షించడానికి ప్రపంచ వ్యవస్థను ప్రోత్సహించడం, పులుల సంరక్షణ గురించి అవగాహన, మద్దతును పెంచడం లక్ష్యంగా ఈరోజు ఈ దినోత్సవం జరుపుకుంటున్నారు. భారతదేశంలో పులుల సంఖ్య ప్రస్తుతం స్థిరంగా, పెరుగుతోందని ప్రపంచ వన్య ప్రాణుల నిధి వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ పేర్కొంది. భారతదేశంలోని పులుల సంరక్షణ కేంద్రాలు 1973లో ఏర్పాటయ్యాయి. జాతీయ పులుల సంరక్షణ సాధికార సంస్థ అయిన నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ కింద ఈ ప్రాజెక్టుల నిర్వహణ ఉంటుంది. ప్రపంచంలోని 80 శాతం పులులకు భారతదేశం నిలయంగా ఉంది.

NSD

## NTCA MEETING

పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఈరోజు కొత్త ఢిల్లీలో జాతీయ పులుల సంరక్షణ సాధికార సంస్థ నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ 25వ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఆ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్, తదితరులు హాజరయ్యారు. పులుల సంరక్షణలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే అవకాశాన్ని అన్వేషించాల్సిన అవసరాన్ని భూపేందర్ యాదవ్ అన్నారు.

NSD

## SC - BIHAR RESERVATION

బీహార్‌లో ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాలలో 65 శాతం కుల ఆధారిత రిజర్వేషన్‌లను రద్దు చేస్తూ పాట్నా హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. బీహార్ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీళ్లపై నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు ఈ కేసుపై సెప్టెంబర్‌లో విచారణ చేపట్టనుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యాసంస్థల్లో వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్లను 50 శాతం నుంచి 65 శాతానికి పెంచుతూ బీహార్ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను పాట్నా

హైకోర్టు గత నెలలో రద్దు చేసింది.

NSD

**CBI - KEJRIWAL**

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణానికి సంబంధించి అవినీతి కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై కేంద్ర నేర పరిశోధక బ్యూరో (సిబిఐ) ఈరోజు రూస్ అవెన్యూ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ కూడా అయిన కేజ్రీవాల్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలు లో జ్యుడీషియల్ కస్టడీలో ఉండగా, CBI జూన్ 26న ఆయనను అరెస్ట్ చేసింది.

NSD

**PARIS OLYMPICS**

పారిస్ ఒలింపిక్స్‌లో రెండో రోజు నిన్న మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత దిగ్గజ షూటర్ మను భాకర్ కాంస్య పతకం గెలిచి భారత్ కు పతకాల గెలుపు ఖాతాను తెరిచారు. షూటింగ్ పోటీల్లో ఒలింపిక్ పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా మను నిలిచింది. కాగా, ప్యారిస్ ఒలింపిక్స్ లో మూడో రోజు అంటే ఈరోజు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల ఫైనల్ రౌండ్‌లో రమితా జిందాల్ పోటీపడుతుండగా , పురుషుల విభాగం ఫైనల్‌లో అర్జున్ బాబుటా కూడా పోటీపడుతున్నారు.

NSD

**OLYMPICS - BADMINTON**

పారిస్ ఒలింపిక్స్‌లో, మార్క్ లామ్‌స్‌ఫస్ మోకాలి గాయం కారణంగా ఈరోజు జర్మనీకి చెందిన మార్విన్ సీడెల్, మార్క్ లతో భారత జంట సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌ల జంట ఆడవలసిన రెండవ రౌండ్ గ్రూప్ సి మ్యాచ్ రద్దు అయింది. మార్క్ లామ్స్ఫస్ ఒలింపిక్ గేమ్స్ బ్యాడ్మింటన్ పోటీ నుండి వైదొలిగా రని ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య తెలియజేసింది. స్టార్ ఇండియన్ పురుషుల డబుల్స్ ద్వయం ఇప్పుడు ఇండోనేషియా జోడీ ఫజార్ అల్ఫియాన్ , ముహమ్మద్

రియాన్ ఆర్డియాంటోతో తప్పనిసరిగా మ్యాచ్  ఆడి  గెలవాల్సి ఉంటుంది.   ఎందుకంటే వారికి ఇది క్వార్టర్ ఫైనల్స్‌కు ముందు జరిగే చివరి మ్యాచ్.

NSD

**EDUCATION- NEP**

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ విద్యా విధానం 2020 (NEP 2020) నాల్గవ వార్షికోత్సవాన్ని అఖిల భారతీయ శిక్షా సమాగం (ABSS) కలిసి ఈరోజు కొత్త ఢిల్లీలోని మానేక్షా సెంటర్ ఆడిటోరియంలో జరుపుతుంది. NEP 2020ని సమర్థవంతంగా అమలు చేయడం కోసం వివిధ భాగస్వాములు పునరంకితమయేందుకు అఖిల భారతీయ శిక్షా సమాగం ను రూపొందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాల్గొంటారు.

NSD

**CRICKET-INDIA-SRI LANKA**

శ్రీలంకలోని పల్లెకెలె స్టేడియంలో   ఈరోజు జరిగే టి20 క్రికెట్ లో మూడవ, చివరి మ్యాచ్ లో భారత్, శ్రీలంక జట్లు తలపడతాయి. కాగా,    గత రాత్రి  ఇదే వేదికపై జరిగిన   2వ  మ్యాచ్‌లో శ్రీలంకను 7 వికెట్ల తేడాతో ఓడించి, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యంలో కొనసాగుతోంది. అంతకుముందు భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుం ది. శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో  9 వికెట్ల నష్టానికి    161 పరుగులు చేసింది. వర్షం వల్ల భారత్ ఇన్నింగ్స్ కు అంతరాయం కలగగా  గెలుపు లక్ష్యాన్ని 8 ఓవర్లలో  78 పరుగులకు సవరించారు. భారత్  9 బంతులు మిగిలి ఉండగానే  81 పరుగులు చేసి లక్ష్యాన్ని చేరుకుంది. రవి బిష్ణోయ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యారు.

NSD

**ANKIT: JAIRAJ                DP-I                29.07.2024**

**LS-EMPLOYMENT**

Labour and Employment Minister Dr Mansukh Mandaviya today said that there is no dearth of jobs in the country and due to policy interventions of the present government the unemployment rate has reduced to 3.2 percent in the country. Replying to supplementaries in the Lok Sabha during the Question Hour, the Minister expressed hope that the unemployment rate will come down below 3 percent in the coming years. Lauding this year's Union Budget, Dr Mandaviya said, the Prime Minister's package will provide employment and skilling opportunities to over four crore youth over a five year period. He said, allocation of two lakh crore rupees have been made to achieve the target. The Minister said, Labour Force Participation Rate and Worker Population Ratio have risen in the past couple of years. He said, Labour Force Participation Rate has reached to 44 percent and Worker Population Ratio to 40 percent.

**<><><>PARLIAMENT TEAM/1135**

**LOK ADALAT**

To commemorate its 75th anniversary, the Supreme Court will organise a Special Lok Adalat week from today. Speaking exclusively to Akashvani News, Justice K.V. Viswanathan said that this initiative aims to address the backlog of cases pending before the Supreme Court. He encouraged litigants to take advantage of the Lok Adalat or the People's Court. He described this initiative as a platform for resolving disputes voluntarily and amicably. Justice Viswanathan added that Lok Adalats are an efficient and cost-effective means of accessing justice.

**QUAD MEETING:**

The Quad Foreign Ministers' meeting is underway in Tokyo. External Affairs Minister Dr S Jaishankar along with his counterparts from Japan, United States of America and Australia attending the meeting. In his opening remarks, Dr Jaishankar said, these are not easy times, a major challenge is to ensure global economic growth while also de-risking it. He said, supply chains are a particular focus for resilience, just as we push for trusted and transparent digital partnerships. The External Affairs Minister said, the march of technology has also acquired extraordinary proportions, holding possibilities of the very manner in which people live, think and act. In a

sense, the world is in the midst of a re-globalisation. He said, it is only the collective endeavours that can proof the international system against man-made or natural disruptions.

**SHUKLA MP- I 29.07.2024**
**TIGER DAY**

The International Tiger Day is being celebrated today. The main aim behind this day is to promote a global system for protecting the natural habitats of tigers and to raise awareness and support about the tiger conservation. According to World Wildlife Fund, tiger populations are currently stable or increasing in India. The tiger reserves of India were set up in 1973 and are governed by Project Tiger, which is administrated by the National Tiger Conservation Authority. India is home to 80 per cent of tigers in the world.

**Various Sources/0810**

**ANKIT DP-I 29.07.2024**
**NTCA MEETING**

Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav today chaired the 25th meeting of the National Tiger Conservation Authority in New Delhi along with Minister of State for Environment, Forest and Climate Change Kirti Vardhan Singh. Mr Yadav stressed on the need to explore the possibility of utilising indigenous technology in tiger conservation.

**<><>ANUPAM/1149**

**ANKIT DP-I 29.07.2024**

**SC - BIHAR RESERVATION**

The Supreme Court has refused to stay the Patna High Court order, scrapping the 65 percent caste-based reservation in jobs and admissions in Bihar. It also issued notice on the appeals filed by the Bihar government and agreed to hear them in September. Last month, the Patna High Court had annulled the Bihar government's notification raising reservations for backward classes, scheduled castes, and scheduled tribes from 50 percent to 65 percent in government jobs and higher educational institutions in the state.

**Singhal/Net/1156 hrs**

**ANKIT DP-I 29.07.2024**

**CBI - KEJRIWAL**

The Central Bureau of Investigation (CBI) today filed a chargesheet against Delhi Chief Minister Arvind Kejriwal in the Rouse Avenue court in the alleged corruption case related to the now scrapped excise policy. Mr. Kejriwal, who is also the national convener of his Aam Admi Party, was arrested by CBI on 26th June from Tihar jail, where he was in judicial custody in a related money-laundering case filed by the Enforcement Directorate.

**Singhal/Net/1136 hrs**

**PARIS OLYMPICS**

On the second day of Paris Olympics, ace Indian Shooter Manu Bhaker opened medals tally for India with a bronze in Women's 10 meter air pistol event yesterday. With the feat, Manu became the first Indian woman ever to win an Olympic medal in Shooting competition.

**<><><>**

**ANKIT DP-II 29.07.2024**

**OLYMPICS - BADMINTON**

At the Paris Olympics, Satwiksairaj-Chirag's second round Group C match against Germany's Marvin Seidel and Mark Lamsfuss was cancelled today due to Mark facing a knee injury. As per a statement from Badminton World Federation, Mark Lamsfuss has withdrawn from the Olympic Games badminton competition. The star Indian men's doubles duo now faces Indonesian pair of Fajar Alfian and Muhammad Rian Ardianto tomorrow in a must-win match, as it is their last game before the quarterfinals.

**Singhal/Net/1127 hrs**

**EDUCATION NEP 2020**

Ministry of Education will celebrate the fourth anniversary of the implementation of the National Education Policy 2020 (NEP 2020) with

Akhil Bhartiya Shiksha Samagam (ABSS), 2024 at Manekshaw Centre Auditorium in New Delhi today. The Akhil Bharatiya Siksha Samagam has been conceptualized to reinvigorate the commitment of various stakeholders for the effective implementation of NEP 2020. On the occasion, Union Minister for Education, Dharmendra Pradhan will share his experience in spearheading the implementation of the NEP 2020. Mr Pradhan will also inaugurate several important initiatives of the Department of Education including dedicated TV Channels to facilitate learning of various Indian languages.

**CRICKET-INDIA-SRI LANKA**

India have take an unassailable 2-0 lead in the three match T20 series against Sri Lanka, as they defeated the hosts in the 2nd T20 match by 7 wickets at Pallekele International Cricket Stadium last night. On a rain affected evening, India won the toss and elected to bowl first. Hosts Sri Lanka suffered another middle order collapse as they lost 7 wickets for 31 runs in the last 5 overs. Sri Lanka made 161 runs for the loss of 9 wickets in the stipulated 20 overs. Barring Kusal Perera, Pathum Nissanka and Kamindu Mendis, Sri Lanka batters could not contribute much. Ravi Bishnoi was the pick of the Indian bowlers ending with figures of 3 wickets for 26 runs, while Arshdeep Singh, Axar Patel and Hardik Pandya scalped two wickets each. In reply, India’s innings was curtailed by rain after which, the target was revised to 78 runs in 8 overs. Riding on fantastic stroke-play by Yashaswi Jaiswal, Suryakumar Yadav and Hardik Pandya, India reached the target scoring 81 runs with 9 balls to spare. Ravi Bishnoi was adjudged player of the match.  The two sides will play the final T20 game tomorrow at the same venue after which they will play three one day internationals at Colombo.